

www.epapersamayam.com

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

SAMAYAM

సంపుటి : 18 | సంచిక : 195 | ఎడిటర్ : విక్రం కుమార్ | సోమవారం 24 మార్చి 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5


## పరేషాన్ లేకుండా.. రిజిస్ట్రేషన్!

* పాస్‌పోర్టు తీరులో.. సమీకృత విధానంలో..
* కీలక సంస్కరణలకు సన్నద్ధం
* తొలుత హైదరాబాద్‌లో ప్రారంభం

సమయం న్యూస్, హైదరాబాద్: ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరింత వేగవంతంగా.. పారదర్శకంగా.. సరళ తరంగా చేయడంతో పాటు, ఆదాయం పెంపు లక్ష్యంగా కీలక సంస్కరణలకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సిద్ధమవుతోంది. ఈ మేరకు సమీకృత (ఇంటిగ్రేటెడ్) కార్యాలయాల ఏర్పాటుకు కార్యాచరణను రూపొందిస్తోంది. పాస్‌పోర్టు జారీ తరహాలో త్వరలో అందుబాటులోకి తేనున్న ఈ విధానంలో.. ఇక ఆస్తి కొనుగోలు చేశాక రిజిస్ట్రేషన్‌కు ఎక్కడో దూరంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. గంటల తరబడి వేచిచూడాల్సిన, ఒకే సబ్‌రిజిస్ట్రార్ వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు. ఆ కార్యాలయంలో ఎవరు అందుబాటులో



తరువాయి 2లో



## హుజూర్‌నగర్ నుంచే సన్నబియ్యం పంపిణీ

* మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సమయం న్యూస్, నేరేడుచర్ల : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో ఉగాది రోజు సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గాలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి నిర్వహించిన కందూరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇదే మండలంలోని దక్కన్

తరువాయి 2లో

## భద్రాచలం బ్రహ్మోత్సవాలకు రండి

* సీఎంను ఆహ్వానించిన మంత్రి సురేఖ, ఆలయ అధికారులు

సమయం న్యూస్, హైదరాబాద్: శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించనున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, భద్రాచలం దేవస్థానం అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

తరువాయి 2లో







## నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

* మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**సమయం న్యూస్ భద్రాచలం పట్టణం :** రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో పేదలకు 20 లక్షల ఇళ్లను నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాచలంలో రెండో దశలో మంజూరైన 117 రెండు పడక గదుల ఇళ్లను ఆదివారం ఆయన ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి రూ.387 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. ఉగాది పండుగ లోపు ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, దశలవారీగా వీటిని అందేలా చూస్తామన్నారు. శ్రీరాముడు కొలువైన భద్రాచలంలో ఈ పథకానికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, దీంతో రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఐటీడీఏ పీఓ రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీఓ కె.దామోదర్‌రావు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## అన్న క్యాంటీన్లకు రూ.కోటి విరాళం

* చంద్రబాబుకు అందజేసిన డా.శాంతారావు నార్నే

సమయం న్యూస్, అమరావతి: అన్న క్యాంటీన్లకు ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏపీ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఫౌండర్ ఛైర్మన్ నార్నే రంగారావు

తరువాయి 2లో

## శ్రీవారి ఆలయంలో రేపు వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దు

**సమయం న్యూస్, తిరుమల :** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 611 గంటల వరకు ఆనంద నిలయం, బంగారు వాకిలి, ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా 25న వీఐపీ బ్రేక్ దర్శనాలు,



## అవి నోట్ల కట్టలే!

* వీడియోలో స్పష్టంగా కనిపించిన కాలిన కరెన్సీ
* సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పూర్తి నివేదిక
* నాపై కుట్ర జరిగింది: జస్టిస్ వర్మ
* విచారణ జరపనున్న త్రిసభ్య కమిటీ



**సమయం న్యూస్, ఢిల్లీ:** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం సందర్భంగా పోలీసులు తీసిన వీడియోలో కాలిన నోట్ల కట్టలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ వీడియోను ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు పోలీస్ కమిషనర్

తరువాయి 2లో

## హుటాహుటిన ఢిల్లీకి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2లో



## డాల్ఫిన్లు వచ్చింది అందుకే..!

**సమయం న్యూస్:** భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌తో సహా నలుగురు వ్యోమగాములను పుడమికి తీసుకొచ్చిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సాగర జలాల్లో దిగిన అద్భుత దృశ్యం అందరి మదిలో నిక్షిప్తమై ఉంటుంది. సముద్రం నుంచి ఈ వ్యోమనౌకను బయటకు తీయడానికి స్పీడ్‌బోట్లు వచ్చినప్పుడు డాల్ఫిన్లు చేసిన సందడి ఎవరూ మర్చిపోలేరు. అనుకోని అతిథుల్లా వచ్చిన ఈ జీవులు.. క్రూ డ్రాగన్ చుట్టూ డైవ్ చేస్తూ కనువిందు చేశాయి. ఇవి అక్కడికి ఎందుకు వెళ్లాయన్నది ఆసక్తికరంగా మారింది. డాల్ఫిన్లు సంఘ జీవులు. చాలా తెలివైనవి. వీటికి కుతూహలం కూడా ఎక్కువే. ఇవి సముద్రాల్లో నౌకలు కనిపించగానే వాటివద్దకు వచ్చి సందడి చేస్తుంటాయి. కొన్నిసార్లు నౌకలతో పోటీపడుతున్నట్లుగా వాటి ముందుభాగంలో దూసుకెళుతుంటాయి. బుధవారం తెల్లవారుజామున డాల్ఫిన్లు క్రూ డ్రాగన్ వ్యోమనౌక వద్దకు కూడా అదే రీతిలో వచ్చాయి. వీటి విచిత్ర వ్యవహారశైలికి

తరువాయి 2లో

# పరేషాన్ లేకుండా.. రిజిస్ట్రేషన్!

(మొదటిపేజీ తరువాయి)

అవినీతికి ఆస్కారం లేకుండా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సమయంలోనే ఏ సబ్‌రిజిస్ట్రార్ వద్దకు వెళ్లాలనే సమాచారం వినియోగదారుడికి తెలుస్తుంది. తొలుత హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ పరిధిలో అమలు చేసి.. క్రమేపీ జిల్లాలకు ఈ విధానాన్ని విస్తరించనున్నారు. సంస్కరణలపై ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేసినట్లు తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202425) లో సుమారు రూ.14,500 కోట్ల రాబడిని అందించింది. దీన్ని వచ్చే ఏడాదిలో రూ.19 వేల కోట్లకు పెంచే లక్ష్యంతో ఆ శాఖ నూతన పంథాను అనుసరిస్తోంది.

*** ఒక స్లాటు.. రెండుచోట్ల చెల్లుబాటు!**

రాష్ట్రంలోనే అత్యధికంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. పలుచోట్ల సగటున రోజుకు 70100కు పైగా జరుగుతున్నాయి. ఒకేరోజు ఎక్కువ సంఖ్యలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ చేయాలంటే సమయం అధికంగా పడుతోంది. అదేసమయంలో కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉంటున్నాయి. ఈ క్రమంలో వినియోగదారులకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందుబాటులోకి తేనున్నారు. ఇంతవరకు స్థిరాస్తి కొనుగోలుదారులు ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకుని డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు ఆ ప్రాంత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్తున్నారు. అక్కడ ప్రాధాన్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఆలస్యమైతే అర్ధరాత్రివరకు లేదంటే మరుసటిరోజు కూడా చేస్తున్నారు. కొన్ని కార్యాలయాల పరిధి 3040 కి.మీ. వరకూ ఉంది. ఆయా ప్రాంతాల్లో వినియోగదారులు తప్పనిసరిగా ఆ కార్యాలయానికి రావాల్సి వస్తోంది. ఇక పాస్‌పోర్టు తరహాలో ఒకేచోట రెండు, మూడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటుచేస్తారు. అక్కడే ఆయా కార్యాలయాలకు చెందిన సిబ్బంది అందుబాటులో ఉంటారు. కొత్త భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ఇందులోభాగంగా సమీకృత భవనాలు నిర్మించనున్నారు. కొత్తవిధానంలో ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకోగానే వినియోగదారుల ఫోన్‌కు సంక్షిప్త సందేశం వస్తుంది. గడువురోజున భూ యజమానులు కార్యాలయ సముదాయానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటుచేసే స్క్రీన్‌లో రిజిస్ట్రేషన్ ఏ కార్యాలయంలో చేస్తారనే సమాచారం ప్రదర్శిస్తారు. వెంటనే సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకునేలా ఏర్పాట్లు ఉంటాయి.

**కొత్తగా 7 కార్యాలయాలు..**

రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. వీటిలో అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగే రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ల పరిధిలో రెండేసిచొప్పున మాత్రమే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో కొత్తగా 7 కార్యాలయాలను ఏర్పాటుచేయనున్నారు. ఇవి జిల్లాలవారీగా.. రంగారెడ్డిలో కందుకూరు, మణికొండ; మేడ్చల్ మల్కాజిగిరిలో నిజాంపేట, దుండిగల్, బోడుప్పల్; సంగారెడ్డిలో అమీన్‌పూర్, వరంగల్‌లో తొర్రూరు లేదా మరిపెడల్లో ఏర్పాటు కానున్నాయి.

**రాత్రి 8 వరకు సేవలు..**

హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో రాత్రి 8 గంటల వరకు రిజిస్ట్రేషన్ల సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు షిఫ్టుల (ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు.. మధ్యాహ్నం నుంచి రాత్రి 8 వరకు) పద్ధతిని ప్రవేశపెట్టనున్నారు. ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్లు, సిబ్బంది కూడా షిఫ్టులకు వేర్వేరుగా ఉంటారు. దీనివల్ల సిబ్బందిపై పనిభారం తగ్గడంతోపాటు వేగంగా సేవలు అందనున్నాయి.

## భద్రాచలం బ్రహ్మోత్సవాలకు రండి

(మొదటిపేజీ తరువాయి)

నాగేశ్వరరావును కూడా రావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆదివారం సీఎం నివాసంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించిన వివరాలను అందించాలని అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్, ఆలయ ఈవో రమాదేవి ఉన్నారు.

*** ఆగాఖాన్ నెట్‌వర్క్ నూతన ఛైర్‌పర్సన్‌కు సీఎం అభినందన..**

షియా ఇస్మాయిలీ ముస్లిం సమాజానికి 50వ వారసత్వ ఇమామ్‌గా, ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ (ఏకేడీఎన్) నూతన ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్స్ రహీం ఆగాఖాన్‌కు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణలో చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ, విద్య, అభివృద్ధి కోసం ఏకేడీఎన్ చేస్తున్న కృషి అమూల్యమైందన్నారు. రహీం ఆగాఖాన్ నాయకత్వంలో రాష్ట్రానికి ఏకేడీఎన్ సహకారం మరింత బలోపేతం కావాలని సీఎం ఆకాంక్షించారు.

**అర్చకుల వేతనాల పెంపునకు కృషి: కొండా సురేఖ**

తెలంగాణ ధూపదీప నైవేద్య అర్చక సంఘం రూపొందించిన విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు అర్చకులు దీవెనలు ఇవ్వాలన్నారు. అర్చకులకు నెలనెలా వేతనాలు ఇస్తున్నామని, ధూపదీప నైవేద్య అర్చకులకు వేతనాల పెంపుదలకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ మాట్లాడుతూ.. అర్చకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అదనపు కమిషనర్ కృష్ణవేణి, రీజినల్ కమిషనర్ రామకృష్ణారావు, సంఘం నేతలు ప్రసాద్‌శర్మ, వెంకటాద్రిస్వామి, హరికిషన్, ఫణికుమార్, అమరేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లకు రూ.కోటి విరాళం

(మొదటిపేజీ తరువాయి)

జ్ఞాపకార్థం ఆయన సతీమణి డా.శాంతారావు నార్నే రూ.1,00,01,116 విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో విరాళం చెక్కును ఆదివారం ఆయనకు అందజేశారు. కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాక నారా భువనేశ్వరి రూ.కోటి విరాళంగా అందజేసి తనకు స్ఫూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా శాంతారావు తెలిపారు. కార్యక్రమంలో రంగారావు కుమార్తె, నార్నే ఎస్టేట్స్ డైరెక్టర్ అడుసుమిల్లి దీప, వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేశ్‌కుమార్ పాల్గొన్నారు. ''నిజాయతీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు చనిపోయే ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. పేదలకు రూ.5కే అన్నం పెట్టాలనే ఆలోచనకు.. ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుంది. వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు'' అని చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## హుజూర్‌నగర్ నుంచే సన్నబియ్యం పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

సిమెంట్స్ ఆవరణలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాపంపిణీ ద్వారా అందించిన దొడ్డు రకం బియ్యాన్ని ఎక్కువ మంది తినకపోయేవారని, ఆ బియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల కంపెనీలకు వెళ్లేదని ఆరోపించారు. దీంతో ప్రజాధనం దుర్వినియోగం కావడంతోపాటు ప్రజలకు ఆహార భద్రత కరవైందన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, బాలునాయక్, రాజగోపాల్‌రెడ్డి, వీరేశం, సామేల్, అనిల్‌కుమార్‌రెడ్డి, అయిలయ్య, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో రేపు వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దు

(మొదటిపేజీ తరువాయి)

అష్టదళ పాదపద్మారాధన సేవను తితిదే రద్దు చేసింది. 24న ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలిపింది.

## డాల్ఫిన్లు వచ్చింది అందుకే..!

(మొదటిపేజీ తరువాయి)

పలు కారణాలున్నాయి.

**విహారం.. వినోదం.. వేట..**

* సముద్రాల్లో నౌక వేగంగా ప్రయాణించేటప్పుడు దాని ముందుభాగంలో ఒక పీడన తరంగం ఏర్పడుతుంది. దీన్ని 'బౌ వేవ్' అంటారు. చాలా సందర్భాల్లో డాల్ఫిన్లు ఆ తరంగం వెంబడి వెళ్లడాన్ని నావికులు గమనిస్తుంటారు.
* ఈ బౌ వేవ్‌లో ప్రయాణం.. అలలపై చేసే సర్ఫింగ్‌లా ఉంటుంది. దాని వెంట వెళితే పెద్దగా శ్రమ లేకుండానే ఎక్కువ దూరం ప్రయాణించొచ్చు. అందుకే డాల్ఫిన్లు ఈ తరంగం వెంబడి పయనిస్తుంటాయని సముద్ర జీవశాస్త్రవేత్తలు చెబుతున్నారు.
* ఇది ప్రయాణంతో పాటు డాల్ఫిన్లకు బోలెడు వినోదం, ఉల్లాసాన్ని పంచుతుంది. అందువల్ల ఇవి గుంపులుగా ఈ విన్యాసంలో పాల్గొంటాయి. పీడన కెరటంలో అనువైన ప్రదేశం కోసం వాటి మధ్య ఒకింత తోపులాట కూడా జరుగుతుంది.
* ముఖ్యంగా బాటిల్‌నోస్ డాల్ఫిన్లు బౌ వేవ్‌లో పయనించడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటాయి.

# అవి నోట్ల కట్టలే!

(మొదటిపేజీ తరువాయి)

సమర్పించగా.. ఆయన దానిని తన నివేదికలో పొందుపరచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించారు. దీనిపై సుప్రీంకోర్టు అసాధారణ నిర్ణయం తీసుకుంది. శనివారం రాత్రి నివేదిక మొత్తాన్ని ఫొటోలు, వీడియోలతో సహా తన వెబ్‌సైట్‌లో పెట్టింది. వెబ్‌సైట్‌లో పెట్టిన ఆ వీడియోలో కాలిన నోట్ల కట్టలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శనివారమే ఈ వ్యవహారంపై ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని సీజేఐ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ కమిటీ విచారణ సాధ్యమైనంత త్వరలో ప్రారంభం కానుంది. అయితే ఈ కమిటీకి నిర్ణీత గడువేమీ విధించలేదు.

*** నాలుగైదు నోట్ల కట్టల బండిళ్లు కాలిపోయిన స్థితిలో లభించిన విషయం నివేదిక ద్వారా బహిర్గతమైంది.**

మార్చి 14వ తేదీన లుట్యెన్స్ ప్రాంతంలోని జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదం సందర్భంగా నోట్ల కట్టలు బయటపడ్డాయనే వార్తలతో కలకలం రేగింది. మంటలను ఆర్పేందుకు వెళ్లిన అగ్ని మాపక విభాగం చీఫ్ అతుల్ గర్గ్.. తొలుత ఎటువంటి నోట్ల కట్టలను గుర్తించలేదని చెప్పారు. ఆ తర్వాత తాము నోట్ల కట్టలు దొరకలేదన్న విషయాన్ని చెప్పలేదని స్పష్టం చేశారు.

ఈ అంశంపై మరింత లోతుగా దర్యాప్తు జరపాల్సిన అవసరముందని జస్టిస్ ఉపాధ్యాయ శనివారమే సీజేఐకి విజ్ఞప్తి చేశారు.

**'వీడియో చూసి షాకయ్యా'**

నోట్ల కట్టల ఆరోపణలను జస్టిస్ వర్మ ఖండించారు. దిల్లీ హైకోర్టు సీజేకు ఇచ్చిన సమాధానంలో ఆయన ఈ మేరకు స్పష్టం చేశారు. తానుగానీ, తన బంధువులుగానీ ఎటువంటి నోట్ల కట్టలను గదిలో ఉంచలేదని తెలిపారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్రగా దీనిని పేర్కొన్నారు. 'హైకోర్టు అతిథి గృహంలో మన సమావేశం జరిగినప్పుడు పోలీస్ కమిషనర్ పంపిన వీడియోను చూసి షాకయ్యా. అందులో ఉన్న వాటిని చూసి దిగ్భ్రాంతికి గురయ్యా. ప్రమాదం జరిగిన రోజున నేను ప్రత్యక్షంగా ఆ గదిని చూసినప్పుడు ఇవేమీ లేవు' అని జస్టిస్ వర్మ దిల్లీ హైకోర్టు సీజేకు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. ఆరోపణలు చేసే ముందు మీడియా కొంత విచారణ జరిపి నిర్ధారించుకోవాల్సి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. అగ్ని ప్రమాదం జరిగిన గది నుంచి నోట్ల కట్టలను తొలగించామన్న ఆరోపణలను ఆయన ఖండించారు.

తమ నగదు ఉపసంహరణలు బ్యాంకుల ద్వారానే జరుగుతాయని, తాము యూపీఐ యాప్‌లను వాడతామని, కార్డులతో లావాదేవీలుజరుపుతామని వివరించారు.

తాము ఆ గదిని.. సాధారణంగా ఉపయోగంలో లేని ఫర్నిచర్, సీసాలు, క్రాకరీ, పరుపులు, కార్పెట్లు, పాత స్పీకర్లు, గార్డెన్ వస్తువులను ఉంచడానికి వాడతామని తెలిపారు.

**ఆరోపణలు రుజువైతే..**

జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంపై విచారణ కీలకమైన రెండో దశకు చేరుకుంది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంతర్గత విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వడంతో ఇక త్రిసభ్య కమిటీ విచారణను ప్రారంభించనుంది. కమిటీ విచారణలో తేలే అంశాలను బట్టి జస్టిస్ వర్మ భవితవ్యం తేలనుంది. రెండో దశ విచారణను సీజేఐ స్వయంగా పర్యవేక్షిస్తారు. ఆయన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారంటే దిల్లీ హైకోర్టు సీజే ఇచ్చిన నివేదికను అనుమతించారని భావించవచ్చు.

దిల్లీ హైకోర్టు సీజే ఇచ్చిన నివేదికను యథాతథంగా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పెట్టిన సీజేఐ చర్యను పలువురు న్యాయ నిపుణులు ప్రశంసించారు. సీనియర్ న్యాయవాదులు సంజయ్ హెగ్డే, ఇందిరా జైసింగ్, ఆదిశ్ సి అగర్వాలా తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ మార్కండేయ కట్జు తోసిపుచ్చారు. 3 తరాలుగా ఆయన కుటుంబం గురించి తనకు తెలుసని పేర్కొన్నారు.

*** 2014 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా..**

జస్టిస్ యశ్వంత్ వర్మ 2014 అక్టోబరు 13న అలహాబాద్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016 ఫిబ్రవరి 1 నుంచి అదే కోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 11 నుంచి దిల్లీ హైకోర్టులో పని చేస్తున్నారు.

జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్, కంపెనీ అప్పీళ్లను చూసే డివిజన్ బెంచ్‌కు జస్టిస్ వర్మ నాయకత్వం వహిస్తున్నారు.

*** ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది: సిబల్**

న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ అభిప్రాయపడ్డారు. న్యాయ వ్యవస్థ విషయంలో పలు అంశాలపై కొన్ని సంవత్సరాలుగా ఆందోళనలున్నాయని, అందులో అవినీతి ఒకటని, దానికి చాలా అర్థాలున్నాయని వ్యాఖ్యానించారు. అందులో ఒకటి ఆర్థిక ప్రయోజనాల కోసం తీర్పులివ్వడం, మరోటి ప్రమాణం చేసిన తీరుకు వ్యతిరేకంగా వ్యవహరించడం అని వివరించారు. కొంత మంది జడ్జీలు మెజారిటీ అభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాజకీయ వైఖరులను ప్రదర్శిస్తున్నారని అభిప్రాయపడ్డారు.

## కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

*** నేడు కరీంనగర్ పర్యటనలో ఉన్న కేటీఆర్**

*** కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్**

*** పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు**

సమయం న్యూస్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

# వడగళ్ల వానతో పంట నష్టం.... ఆరాతీసిన సీఎం చంద్రబాబు


*** రాయలసీమ జిల్లాల్లో వడగళ్ల వానలు**

*** అనంతపురంలో రైతుల ఆత్మహత్యాయత్నం**

*** మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం**

*** పంట నష్టంపై సమీక్ష**

అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయి తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు అరటి రైతులు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జంపల్లిలో జరిగిన ఈ సంఘటనపై ఆయన జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు.



సమీక్షలో భాగంగా, ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. మరింత మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం తరలించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా జరిగిన పంట నష్టంపై సమగ్ర సమీక్ష జరిపారు. కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లోని 40 గ్రామాలలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు నివేదించారు. దాదాపు 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వారు వివరించారు.

క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## తులం బంగారం అని మోసం చేశారు : హరీశ్ రావు

తమ ప్రభుత్వంలో తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని... ఇప్పటి వరకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గతంలో తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి... తామే ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రలోని విపంచి కళానిలయంలో ఈరోజు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం అంటూ ప్రజలను మభ్యపెట్టారని... అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారని విమర్శించారు. చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారిని చులకనగా చూడొద్దని... టాటా, బిర్లా వంటి పెద్ద బిలియనీర్లు చిన్నచిన్న ఉద్యోగాలతోనే వారి జీవితాలను ప్రారంభించారని చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని అందరూ గొప్ప స్థితికి ఎదగాలని సూచించారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

**: టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**వర్ధన్నపేట మార్చి 23 ( సమయం న్యూస్) :** పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారు తెలిపారు.. రంజాన్ మాసం సందర్భంగా ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులో కల్యాణలక్ష్మి ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద (IAS) గారితో రవీందర్ రావు గారు పాల్గొన్నారు... అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,ముస్లిం మత పెద్దలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్- రామాయంపేట బస్టాండ్స్ ఆధునీకరణ పై పటిష్ట చర్యలు: కలెక్టర్

* **జిల్లాలో మహాలక్ష్మి పథకం సమర్థవంతంగా అమలుపై మహిళల నుండి సానుకూల స్పందన కలెక్టర్**
* **ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రామాయంపేట- మెదక్ బస్టాండ్స్ పరిశీలన**
* **మెదక్ టు రామాయంపేట సైకిల్ పై కలెక్టర్ పర్యటన**
* **స్వయంగా టికెట్ కొనుగోలు చేసి రామాయంపేట టు మెదక్ బస్సులో*ప్రయాణించి మహాలక్ష్మి పథకం అమలు తీరు మహిళలని అడిగి తెలుసుకున్న కలెక్టర్ దంపతులు**
* **సింపుల్ సిటీకి మారుపేరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మెదక్ మార్చి23 (సమయం న్యూస్) : రామాయంపేట మెదక్ బస్టాండ్స్ ఆధునీకరణ పై పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి రామయంపేట బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్ చేరుకున్నారు.. రామాయంపేట బస్టాండ్ లో త్రాగునీరు, ప్రయాణికులు సేదతీరు బస్టాండ్ లో ఉన్న బెంచీలు, ఇతర వసతులను పరిశీలించారు. శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు. అనంతరం రామాయంపేట టు మెదక్ ఆర్టీసీ బస్సులో కలెక్టర్ దంపతులు ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గారి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారి సహకారంతో ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని చెప్పారు అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్ ను సందర్శించడం జరిగిందన్నారు..మహిళా సాధికారతి లక్ష్యంగా మహిళలకు ఆర్టీసీ మహాలక్ష్మి పథకం సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని , సరిపడా బస్సులు ప్రయాణికులు కేటాయించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకే స్వయంగా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకి తిప్పిన ఎడల వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వాళ్ళవుతామని చెప్పారు. బస్టాండ్ లో తాగునీరు, పరిశుభ్రత , ప్రయాణికులకు సౌకర్యాలు బాగుగ ఉన్నాయని చెప్పారు. ఇంకా మెరుగైన సౌకర్యాలపై దృష్టి సారిస్తామని అన్నారు. మెదక్ బస్టాండ్ లో ఎక్స్ట్రా ప్లాట్ఫామ్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు, నూతన బస్సులు మెదక్ జిల్లాకు మంజూరయ్యే విధంగా నివేదికలు పంపించామని చెప్పారు. ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధి చేసే దిశగా సానుకూల ధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. మహిళా ప్రయాణికులకు ఎక్కువ బస్సులు కేటాయించి వారి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ

**జయశంకర్ భూపాల్ పల్లి మార్చి 23 (సమయం న్యూస్):** మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం భూపాలపల్లి భారత్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాల పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ముస్లింలు రంజాన్ మాశాన్ని భక్తిశ్రద్ధలతో కఠోర ఉపవాసాలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాల సారాంశం ప్రజలందరూ సోదర భావంతో జీవించాలని అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రత్యేక చొరువతో
# బడి పిల్లల యూనిఫామ్స్ కుట్టే మహిళా టైలర్స్ కు ప్రత్యేక శిక్షణ

పెద్దపల్లి మార్చి23(సమయం న్యూస్) :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్స్ కుట్టడం కోసం గౌరవ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చోరువ తో అదనపు నిధులతో జిల్లాలో గుర్తించబడిన 13 మండలాల మరియు అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు శనివారం నుండి తేదీ (22/03/2025 31/03/2025) వరకు సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల శ్రీరాంపూర్ ఎలిగేడు జూలపల్లి సుల్తానాబాద్ రూరల్ & అర్బన్ , కమాన్పూర్ శ్రీ ఆదివారహ టైలరింగ్ కోఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని రూరల్ & అర్బన్ , ఎన్టీపీసీ, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతార్గం పాలకుర్తి ధర్మారం పెద్దపల్లి అర్బన్ రామగుండము అర్బన్ మండలాల వారికీ ట్రెయింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ను DRDO పరిశీలించారు

# పన్నులు చెల్లించండి నగర అభివృద్ధికి సహకరించండి

: **బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే**

* **బల్దియా ఈ సేవా కేంద్రాలు, వివిధ సామాజిక ఆర్థిక చెల్లింపు మాధ్యమాల ద్వారా పన్నులు చెల్లించవచ్చు....**



గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మార్చి 23 (సమయం న్యూస్) : పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటన లో నగర ప్రజలను కోరారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 202425 ఆర్థిక సంవత్సరపు పన్నులు చెల్లించడానికి కేవలం 8 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నగరావాసుల సౌకర్యార్థం గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో ఉన్న 10 ఈ సేవా కేంద్రాలైన కాజీపేట సర్కిల్ కార్యాలయం, సుబేదారి వాటర్ ట్యాంక్, హన్మకొండ నక్కలగుట్ట వాటర్ ట్యాంక్, హన్మకొండ అశోకా హోటల్ ఎదురుగా గల మీ సేవా కేంద్రం, హన్మకొండ నయీంనగర్ , హన్మకొండ బల్దియా ప్రధాన కార్యాలయం, వరంగల్ పోచమ్మమైదాన్ ఈ సేవా, వరంగల్ కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, వరంగల్ హెడ్ పోస్టాఫీసు, వరంగల్ కరీమాబాద్ ఈ సేవా కేంద్రం,వరంగల్ లతో పాటు మై జీ డబ్ల్యు ఏం సి యాప్ ద్వారా గాని www.gwmc.gov.in ద్వారా గాని QR కోడ్ ద్వారా గాని మీ సమీపం లో గల మీ సేవా కేంద్రాల్లో, వార్డ్ ఆఫీసర్లకు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. సుదీర్ఘ కాలం గా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే రెడ్ నోటీసు లు అందించి ఆస్తులను జప్తు చేస్తున్నామని, రెసిడెన్షియల్ , కమర్షియల్ పన్ను చెల్లింపు దారులు వెంటనే పన్నులు చెల్లించాలని, లేనిచో ఆస్తుల్ని సీజ్ చేస్తామని ఈ సందర్భం గా కమిషనర్ హెచ్చరించారు.





**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం పరిధిలో 117 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం మరియు కోటి 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన తడి మరియు పొడి వనరుల కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి ప్రారంభించారు.**

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా
## అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

* **శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**





భద్రాచలం మార్చి23 (సమయం న్యూస్) : ఏప్రిల్ 6 మరియు 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి మరియు మహా పట్టాభిషేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలనిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు మరియు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండ వేడి అధికంగా ఉన్నందువలన భక్తులకు శ్రీరామనవమి పందిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు మరియు మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అందించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు మరియు అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదేశించారు. ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవో దామోదర్ రావు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

www.epapersamayam.com APTEL/2006/18267
సమయం
www.samayamdaily.net





## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

* **50 సంవత్సరాల ఆత్మీయ కలయిక...**

రాయపోల్, మార్చి 23 : వారంతా కలిసి 50 సంవత్సరాల క్రితం సిద్ది పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కలసి చదువుకున్నారు.రాయపోలు మండలం వడ్డేపల్లి గ్రామంలో 1972 75 సంవత్సరంలో సిద్దిపేటలో డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులంతా వడ్డేపల్లిలో కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, తమ అభిప్రాయాలను ఒకరినొకరు పంచుకున్నారు. అలాగే తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో నందిని సిధారెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాలు డిగ్రీ చదువుకున్న వారందరినీ గుర్తుంచుకొని కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ జగన్మోహన్ రెడ్డి, గాల్ రెడ్డి, నాగభూషణం, అంజయ్య, జయసూర్య, రామచందర్ రెడ్డి, నరసింహారెడ్డి పలువురు పాల్గొన్నారు.

## భారాస ర్యాలీలో గాయపడిన మహిళా కానిస్టేబుల్‌కు కేటీఆర్ పరామర్శ



కరీంనగర్: కరీంనగర్‌లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో బందోబస్తుకు వచ్చిన మహిళా కానిస్టేబుల్ పద్మజను ఓ యువకుడు ప్రమాదవశాత్తు బుల్లెట్ బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆమె కాలు విరగడంతో ఆస్పత్రిలో చేరారు. దీంతో ఆస్పత్రికి వెళ్లిన కేటీఆర్ ఆమెను పరామర్శించారు. చికిత్సకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ వెంట భారాస నేతలు వినోద్, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నకిలీ పోలీసుల దారి దోపిడీ.. యువకుడిని నమ్మించి రూ.ఐదు లక్షలతో పరారీ!




హైదరాబాద్: సికింద్రాబాద్ సమీపంలోని బోయిన్‌పల్లిలో నకిలీ పోలీసులు దారి దోపిడీకి పాల్పడ్డారు. తనిఖీల పేరుతో పోలీసులమని నమ్మించి అరుణ్ అనే వ్యక్తి నుంచి రూ.5లక్షలు నగదు కాజేశారు. ఈ ఘటన శనివారం రాత్రి బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సికింద్రాబాద్‌లోని ఓ సంస్థలో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్న అరుణ్ కుమార్‌ను సికింద్రాబాద్ బ్రాంచ్ మేనేజర్ బిక్రమ్ బెహెరా.. సుచిత్రలో నివాసం ఉంటున్న అసిస్టెంట్ మేనేజర్ సత్య పాండాకు రూ.5 లక్షలు ఇచ్చేందుకు పంపాడు. శనివారం రాత్రి 10గంటల సమయంలో ఎంఎంఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న సర్వీస్ రోడ్డులో అతడు బైక్‌పై వెళ్తుండగా.. తనిఖీల పేరుతో పోలీసుల వేషధారణలో ఉన్న ఇద్దరు వ్యక్తులు అరుణ్ వాహనాన్ని ఆపారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ అడిగారు. వెంటనే అతడి బ్యాగును తనిఖీ చేయగా ఐదు లక్షల రూపాయలు ఉన్నట్లు గుర్తించి వాటి పత్రాలు అడిగారు. లేదంటే మీ యజమానిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కు రావాలని చెప్పి ఆ నగదుతో పరారయ్యారు. దీంతో వెంటనే సంస్థ మేనేజర్‌కు సమాచారం అందించిన అరుణ్ కుమార్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లడంతో.. వాళ్లు నకిలీ పోలీసులు అని తేలింది. మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కథువాలో ఎన్‌కౌంటర్.. తప్పించుకున్న ఉగ్రవాదులు, బాలికకు గాయాలు



జమ్మూకశ్మీర్ కథువాలో ఉగ్రవాదుల చొరబాట్లు మరోసారి కలకలం రేపాయి. భద్రతాదళాలకు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ క్రమంలో ఓ బాలిక తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. ఆసుపత్రిలో చేర్పించగా ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. భారత్‌పాక్ సరిహద్దులోని హీరానగర్ సెక్టార్ సమీపంలో ఉగ్రవాదులు చొరబడినట్లు భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన సైన్యం సహా సీఆర్పీఎఫ్ బలగాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఉగ్రవాదులు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, మరింత మంది ముష్కరులు చొరబడే అవకాశం ఉందన్న నిఘా వర్గాల సమాచారంతో సరిహద్దులో బీఎస్‌ఎఫ్ హైఅలర్ట్ జారీ చేసింది. పెద్ద మొత్తంలో అదనపు బలగాలను మోహరించింది.

# ఉమ్మడి నల్గొండ జిల్లాను నెంబర్ 1 గా మారుస్తాం

* **మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**
* **కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.**
* **2000 కోట్లతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రోడ్లు....**
* **ఆర్ & బి, సినిమాటోగ్రఫి మంత్రి**
* **కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
* **ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం....**
* **సాగర్ ఆయకట్టు లో రబీ సీజన్ లో చివరిగింజ చేతికి వచ్చే వరకు నీరు అందిస్తాం....**
* **రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి**
* **నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి...**
* **మంత్రులను ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....**





పాలకవీడు మార్చి23( సమయం న్యూస్) : ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హుజూర్నగర్ పట్టణం నుండి పంపిణి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకవీడు మండలం జానపహాడ్ లోని దర్గా దర్శించుకొని దెక్కన్ సిమెంట్ అతిధి గృహం నందు రాష్ట్ర ఆర్ & బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి జిల్లా అభివృద్ధి పై చర్చించుకున్నారు అనంతరం ఇట్టి విషయాలను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో వేలకోట్లు ఖర్చు పెట్టి దొడ్డు రకం బియ్యం ఇవ్వటంతో వాటిని తినకుండా కోళ్ల ఫారాలకి, బీర్ల కంపెనిలకి, రీ సైకిలింగ్,కాకినాడ పోర్ట్ ద్వారా అక్రమంగా తరలించి దుర్వినియోగ పర్చారని అందుకే ప్రజల కొరకు ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినేలా సోనియాగాంధీ గారి నాయకత్వంలో ప్రవేశ పెట్టిన ఆహార భద్రత చట్టం ని పటిష్ట పరుస్తూ తెలంగాణ లోని 3.2 కోట్ల మందికి(84 శాతం) కడుపు నింపేలా ఉగాది నాడు ప్రారంభించి ఏప్రిల్ నెల నుండి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లకి ప్రాధాన్యత నిస్తూ అనుకున్న సమయానికి పూర్తి చేసి జిల్లాను సస్య శ్యామలం చేస్తాం అని తెలిపారు. ఎస్ యల్ బి సి, డిండి ప్రాజెక్ట్, నెల్లికల్లు,నాగార్జున సాగర్ ఎడుమ కాల్వ కి మరమ్మత్తులు, ఎ యమ్ ఆర్ కి మరమ్మతులు చేపిస్తామని ఇటీవలే గంధమల్ల కి క్యాబినెట్ ఆమోదం పొందామని త్వరలో పనులు ప్రారంబిస్తామని తెలిపారు. కృష్ణ నదిలో నీటి కొరతకు కారణం గత ప్రభుత్వమే అని 512 టి యమ్ సి లు ఆంధ్రకి ఇచ్చి, 299 టి యమ్ సి లకి మాత్రమే తెలంగాణ కి వచ్చేలా ఒప్పందం చేసికున్నారని అలాగే పోతిరెడ్డిపాడు కేపాసిటి పెంచిన, ముచ్చికల్లు వద్ద డబుల్ నీళ్లు ఆంధ్ర వారు తరలించెందుకు గత ప్రభుత్వ పాలకులు సహాయం చేసారని మేము వచ్చాక క్రిష్ణ నది బోర్డు మేనేజ్ మెంట్ తో మాట్లాడుతూ తెలంగాణ వాటాని పెంచేవిదంగా పోరాడుతున్నామని తెలిపారు.శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ తయారు చేసి 5 టి యమ్ సి ల నీరు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కి తరలించి ఎడమ కాల్వ, ఎ యమ్ ఆర్ ద్వారా నీరు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు రబీ సీజన్ లో వేసిన వరి ప్రతి గింజ ఇంటికి చేరేంతవరకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. తదుపరి రాష్ట్ర ఆర్ & బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 2000 కోట్లతో పలు రోడ్లు నిర్మించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి లో నెంబర్ 1 గా ఉంచుతామని వివరించారు.ఎస్ ఎల్ బి సి సొరంగం ని గతంలో వై యస్ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రారంభించి 30 కి మి లు పూర్తి చేశామని తదుపరి వచ్చిన ప్రభుత్వం పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేసి మిగిలిన ప్రాజెక్ట్ లను వదిలేసారని మా ప్రభుత్వం రాగానే యస్ యల్ బి సి సొరంగం నిర్మాణం పూర్తి చేయుటకు అమెరికా వెళ్ళి ర్యాబిస్ కంపెనీ తో చర్చించి పనులు ప్రారంభించామని,కానీ పనుల్లో సొరంగం కూలడం దురదృష్టం అని, బ్రహ్మణవెళ్ళంలకి 200 కోట్లు పదేళ్లు ఇవ్వకుండా పెండింగ్ లో ఉంచారని మేము రాగానే పూర్తి చేసి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించమని తెలిపారు. సోమవారం యస్ యల్ బి సి పనులపై ముఖ్యమంత్రి గారితో సమావేశంలో ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దేవాదుల ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గం లకి నీరు ఇస్తామని తెలిపారు. 1000 కోట్లతో రైల్వే బ్రిడ్జ్ లు, 140 కోట్లతో దామరచెర్ల వద్ద బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అనుమతి ఇచ్చారని తెలిపారు. గత పాలకులు 10 టి యమ్ సి లు నీరు జగన్ మోహన్ రెడ్డి కి తాకట్టు పెట్టి నీరు తరలించేలా సహకరించరని అన్నారు. మేము గెలిచిన అప్పుడు నుండి ఇంట్లో ఉండకుండా ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి, సంక్షేమం పై నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, బి లక్ష్మా రెడ్డి, జై వీర్ రెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మందుల సామెల్, వేముల వీరేశం, బాలు నాయక్,బీర్ల ఐలయ్య, అనిల్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీశంకర్ నాయక్, మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణాలక్ష్మి, శాదిముభారక్ చెక్కుల పంపిణీ

* **ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్వరెడ్డి**
* **₹55లక్షలు 55 మంది లబ్ధిదారులకు పంపిణీ.**

**బాన్సువాడ మార్చి23, (సమయం న్యూస్) :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోనితన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండలాల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 55 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు . పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి గారు మరియు బాన్సువాడ పట్టణ మరియు బాన్సువాడ గ్రామీణ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, లబ్ధిదారులు.

**లబ్ధిదారుల వివరాలు....**

* బాన్సువాడ పట్టణంలోని 24 మంది లబ్ధిదారులకు రూ.24,02,784/
* బాన్సువాడ గ్రామీణ మండలం 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596/
* మొత్తం 55 లబ్ధిదారులకు రూ.55,06,380/

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : చుక్కల వేణు కుమార్



క్రీడా ప్రతినిధి : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని గరుడ బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు చుక్కల వేణు కుమార్ అన్నారు. ఆదివారం యాప్రాల్ లోని గరుడ బ్యాడ్మింటన్ అకాడమీలో క్రీడల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహపడుతుందన్నారు. అందుకు గరుడ బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు చుక్కల వేణు కుమార్ బొమ్మగాని వెంకట్ క్రీడలకు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని క్రీడాకారులు తెలిపారు. అనంతరం బ్యాట్మెంటన్ క్రీడాకారుడు కాకర్ల రమేష్ జన్మదిన వేడుకల సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ కోచ్ నరేందర్, మేనేజర్ రితీష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జై భీమ్ గ్రేటర్ హైదరాబాద్ జేఏసీ అధ్యక్షులు ఆది నారాయణ, శేఖర్,అంజి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూకట్పల్లి వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో దబ్బల కృష్ణ, పులి రామాంజనేయులు, చెక్కరాజు, రంగన్న చంద్ర, రేణుకుమార్ మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు**

